# నింగీ-నేలా-నరకం

## కొండముది శ్రీరామచంద్రమూర్తి

రాజు ఎప్పుడు విశాఖపట్నం వెళ్ళినా, భీమిలికి వెళ్ళకుండా ఉండడు. భీమిలిపట్నంలో ఉన్న అందమైన బీచ్ మాత్రమే కాదు, అక్కడి ఆ కొండలు, నిద్రపోతున్నట్లున్న ఆ ఊరు, ఊరికి దూరంగా చరిత్ర పుటల్లో నిల్చిన అందమైన డచ్ వారి భవనాలూ, వాటికి కొంచెం దూరంలో సర్వాన్నీ సాక్షీభూతంగా పరికించి చూసే గుట్టమీది దేవాలయమూ, ఎంతో ఇష్టం అతనికి !

అతనికి మాత్రమే కాదు, అతని ఆత్మీయుల్లో అతి ముఖ్యులైన విశాలాక్షి దంపతుల క్కూడా అవంటే ఎంతో ఇష్టం ! అందుకనే ఎక్కడో అడయార్‌లో మద్రాసులో ఉంటున్నా; కావాలని వేసవి విడిది కింద ఉపయోగిస్తుంది కదా అన్న ఉద్దేశంతో వా ళ్ళో కాటేజీని కూడా కట్టించుకున్నా రక్కడ.

ఆ కాటేజీ సముద్రపు ఒడ్డునే ఉంది. సాయంకాలం పూట, అస్తమిస్తున్న అరుణారుణ దివ్యకాంతులు, ఎగసిపడే అలల మీదిగా ఉయ్యాల లూగి, ఆ కాటేజీ క్రింది భాగంలో గడప అవతల గుట్టగా పెరిగిన బోగన్ విల్లా మీద విశ్రాంతి తీసుకుంటాయి.

భీమిలీకి ఎప్పుడు వెళ్ళినా రాజు ఆ కాటేజీలోనే బస చేస్తాడు. విశాలాక్షి మంచి హొస్టెస్. విశాలాక్షి భర్త ఆధునికమైన సంస్కారాన్ని హృదయంలో నింపుకుని, ఆ సంస్కారాన్ని ప్రవర్తనలో చూపించే నేర్పు గలవాడు.

క్రిందటిసారి రాజు మద్రాసుకు ఫోను చేస్తే, "రాజుగారూ ! భీమ్లిలో ఉన్న మా గార్డెనర్‌కు పర్మనెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాం. మీరు డైరెక్ట్‌గా అక్కడికే వెళ్ళండి. మనసుకు నచ్చినన్ని రోజు లక్కడుండండి ! మా గార్డెనర్ మీ క్కావలసిన సదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తాడు" అని విశాలాక్షి జవాబు చెప్పింది.

"మరి మద్రాసు నుంచి మీరు రావటం లేదా?"

"ఈ సమ్మర్‌కు మీరు మమ్మల్ని క్షమించాలి. కాశ్మీ రెళ్తున్నాం - ప్లెజర్ ట్రిప్ కింద !" అని అవతలనుంచి విశాలాక్షి ప్రత్యుత్తరం.

ఆమె గొంతులో ఆనందం, సంతృప్తి, జీవితం అంటే వో భరోసా - ఇవన్నీ ధ్వనించాయి.

"అదృష్టవంతురాలు !" అనుకున్నాడు రాజు మనసులో.

"మీరు రాకుండా నేను వెళ్ళడం... అక్కడి వంటరితనం..." రాజు కంఠంలో సందిగ్ధం.

దాన్ని పసిగట్టినట్లుగా విశాలాక్షి భర్త అన్నాడు- "ప్లీజ్ ! అట్లా అనుకోవద్దు. ఏవిధమైన సంకోచం పెట్టుకోవద్దు, వంటరిగా ఉంటే కావలసినంత కవిత్వం రాసుకోవచ్చు... విష్ యూ ఏ నైస్ స్టే..."

"విష్ యూ బోత్ ఎ హాపీ జర్నీ !"

విశాఖపట్నం వేల్యుయేషనుకు వెళ్ళినప్పుడు, రాజు ఆ మూడు వారాలూ భీమిలి పట్నంలోనే, విశాలాక్షి కాటేజీలోనే కాలక్షేపం చేశాడు. అక్కడ ఉన్న గార్డెనర్ వయసు మళ్ళినవాడు. పండిన తల. కళ్ళమీదకు వాలిపడే దట్టమైన కనుబొమలు. ముందు పన్నొకటి ఊడిపోయింది. పల్చటి దవడలు. మెలితిరిగిన మీసాలు. శరీరంలో బలం తగ్గినా, మనసులో శక్తి ఉడిగినట్లు లేదు. అరవై ఏళ్ళు దాటిన వయసులో వంటరిగా కాలక్షేపం చేస్తున్నాడు ఆ కాటేజీలో !

రాజు వెళ్ళిన మొదటి రోజునే అతనికి బ్రేక్‌ఫాస్ట్‌కు ఏం కావాలో, లంచ్‌కు ఏం కావాలో, టీ సమయంలో స్నాక్స్ ఏం సర్వ్ చెయ్యాలో, డిన్నర్‌కు ఏమేమి ఏర్పాట్లు జరగాలో అన్నీ వివరంగా కనుక్కున్నాడు. అతని శ్రద్ధ, పనిలో పొరపాటు లేనితనం, కాల నియమం అన్నీ ఒకళ్ళు చూసి నేర్చుకోతగినవి.

గార్డెనర్, డిన్నర్‌కు ముందు రాజు నడిగాడు - "బాబుగారూ ! మీరు కవిత్వం రాస్తారట కదా?"

అవునన్నట్లుగా రాజు తలూపాడు.

"మీకు బీర్ కావాలో, విస్కీ కావాలో..." మధ్యలో ఆగిపోయాడు.

రాజు అతని కళ్ళలోకి పరిశీలనగా చూశాడు. ఆ కళ్ళలో ప్రశ్న తప్ప కొంటెతనం లేదు.

"థాంక్యూ" అని, ఆగి "మూడు బీర్స్ పట్టుకురా - ఐస్ కోల్డ్ !" అన్నాడు రాజు.

పొద్దున్నే బస్సులో వచ్చేశాడు విశాఖ.

యూనివర్సిటీలో స్పాట్ వేల్యుయేషన్, మిగిలిన ఎగ్జామినర్స్ కన్నా ఓ గంట ముందుగానే ముగించుకుని, బీచి రోడ్డు మీదుగా వెళ్ళే బస్సులో కిటికీ పక్కగా కూచుని లోయల్నీ లోయల మధ్య గల పిల్లకాలవల్నీ కాలవలు సముద్రంలో కలిసేటప్పుడు ఏర్పడే తెల్లని నురుగుల్నీ అల్లిబిల్లిగా అల్లుకుని పెరిగిన పిచ్చిమొక్కల్నీ మొక్కలు పూచిన వయొలెట్ పువ్వుల్నీ అక్కడా అక్కడా ఆకాశం వేపుకు చేతులు చాపుకుని పెరిగే సరివిచెట్లనూ, ఆ చెట్ల మధ్యగా సన్నాయి వాయించే గాలి బాలుణ్ణీ చూస్తూ మళ్ళీ భీమిలికి చేరుకునేవాడు రాజు.

రాత్రికి హాట్ హాట్ టాండూరీ చికెన్...

జోకొట్టి నిద్రబుచ్చే సముద్ర సంగీతం...

మనసు ఆనందనృత్యం చేస్తే, కాయితం మీద కలం పడగుళ్ళు... ఓహ్ ! అమృతం తాగిన ఆ రాత్రుల్లో స్వర్గం చూశా ననుకున్నాడు రాజు. అమృతం తాగినా, స్వర్గం చూసినా రాజు మామూలు మానవుడు. సగటు మనిషి: సాదా సీదా మధ్య తరగతి వాడు.

ఆ తరగతి వాళ్ళకు జీవన లాలస ఎక్కువ. ఆనందం ఒకసారి అనుభవిస్తే అది తిరిగి తిరిగి అనుభవించాలనే తాపత్రయం ఎక్కువ. అందుకనే మళ్ళీ మరోసారి భీమిలికి వెళ్ళాడు రాజు - విశాలాక్షికి ముందుగా కబురు చెయ్యకుండా.

భీమిలీలో మార్పేమీ లేదు.


అదే సముద్రం... అదే సూర్యుడు... అదే సముద్రంలో అందంగా ప్రతిఫలించే అదే చంద్రుడు. ఇంకా ఊరు మేల్కోలేదు. యుగయుగాల భారంతో జోగుతున్నాయి. ఉన్న ఒకే ఒక కాన్వెంటులో నుంచీ నర్సరీ రైమ్స్ బిగ్గరగా వినిపిస్తున్నాయ్ !

కాటేజీలో ఏదో మార్పు కనిపించింది రాజుకు.

బిల్డింగ్స్‌కు కొత్త రంగులు. బోగన్ విల్లా కొత్త కళ్ళతో బద్ధకంగా పరికిస్తోంది సముద్రాన్ని.

సూర్యకిరణాలు అక్కడి వరకూ వచ్చి ముసలితనం బరువు కింద నీడల్ని పరుస్తున్నాయి.

రాజును చూడగానే గార్డెనర్ పరుగెత్తుకుని వచ్చాడు. ప్రేమగా షొూల్డాల్ అందుకున్నాడు. "తెలుసు బాబూ ! మీ రొస్తారని. మీ కోసం ఓ గది పైన అట్టేపెట్టినా !" అన్నాడు.



"కిం దేమైనాయ్?"

"అవన్నీ నిండిపోయినయ్ బాబూ !"

"ఫైన్ ! అంటే ఈ సంవత్సరం మీ అమ్మగారూ, అయ్యగారూ కూడా వస్తున్నారన్న మాట ! చాలా సంతోషంగా ఉంది. ఎప్పు డొస్తున్నారు?"

"వాళ్ళు రారు బాబూ ! ఈ సంవత్సరం సింగపూర్ ఎళ్తారంట !"

"అయితే వచ్చే వాళ్ళెవరయ్యా?"

"కిందనున్న మూడు గదుల్నీ శరత్‌బాబుగారు అద్దె కుచ్చుకున్నారు ! అరుగో బాబూ, అటు చూడండి, ఆరే వొస్తున్నారు !"

గార్డెనర్ చూడమన్న వేపు రాజు తన దృష్టి సారించాడు.

సముద్రంలో పడిపోతోంది సూర్యబింబం. సముద్రమంతా ఎరుపూ, నీలం రంగుల కలనేత చీరలో పరవశించిపోతున్నది. సముద్రానికి మరీ దగ్గరగా ఒకటి, రెండు జంటలు చెట్టాపట్టా లేసుకుని ఊసులాడుకుంటూ నడిచిపోతున్నారు. సముద్రానికీ రాజుకూ మధ్యగా ఉన్నాడు శరత్‌బాబు. సన్నగా, శలాకలా ఉన్న మనిషి. పొట్టి లాగూ తొడుక్కున్నాడు. కాళ్ళకు కాన్వాసు బూట్లు. ఫ్రెంచి కట్ మీసాలు.

ఎర్రటి కిరణాల్లో సన్నని కాయపారు పొడుగు శరీరం, సముద్రపు నీళ్ళలో తడిసి మెరుస్తోంది.

వల్చబడుతున్న జుట్టులోంచి బొట్లు బొట్లుగా నీళ్ళు కారుతున్నాయి.

అతను రాజును చూసి నవ్వాడు. స్నేహపూర్వకమైన నవ్వు. తరువాత మాట్లాడకుండా లోపలకు వెళ్ళిపోయాడు.

కనిపించాడు.

'ఇంత రాత్రివేళ అత నక్కడ ఏం చేస్తున్నా డబ్బా !' ఆశ్చర్యం లోలోపల. ఏదో అనుమానం మనసు పొరల్లో. పైన పౌర్ణమి వెన్నెల.

వెన్నెట్లో ఇసక తడి తడిగా ముద్దబంగారంలా మెరుస్తోంది.

గాలిలో ఏదో సువాసన.

లైట్‌హౌస్ కాంతికిరణం విసనకర్రలా పర్చుకుంటోంది ఉత్తుంగ తరంగాల మీద !

"హలో !" వెనగ్గా రాజు పిలిచేసరికి శరత్‌బాబు ఉలిక్కిపడ్డాడు.

రాజువేపు తిరిగిన అతని కళ్ళు చెమరుస్తూ కనిపించాయి. ఆ మనిషి మొహంలో చెప్పరాని ఒక ప్రమాద స్థితి.

"మీరా? !"

ఆ గొంతు ఏదో లోకాలను చీల్చుకు వస్తున్నట్లుగా ఉంది. ఆ ఒక్క మాటా అని అతను మళ్ళీ మాట్లాడలేదు. ఆ సమయంలో భాష ప్రకృతి అందాన్ని వికృత పరుస్తుం దన్నట్లుగా, దూరంగా గుట్టమీద, వెన్నెట్లో కనిపించీ కనిపించకుండా ఉన్న దేవాలయాన్ని చూస్తూ ఉండిపోయాడు. రాజుకే ఏవైనా మాట్లాడితే బావుండు ననిపించింది.

"ఈ వెన్నెల బావుంది కదండీ?" అన్నాడు.

శరత్‌బాబు తలూపాడు. అకస్మాత్తుగా అభ్యర్థనా కంఠంతో అడిగాడు-

"బీచ్‌లో కొంచెం దూరం నడుద్దాం - వస్తారా?"

"ఓ - ఎస్ ! ! విత్ ప్లెజర్ !"

ఇద్దరూ కొంతదూరం నడిచారు. మధ్యలో ఆగి, పాడేవాడు. తన గతం తవ్వి జీవితాన్ని రాజు ముందు నిలబెట్టాడు. అతను చెప్పింది విన్న రాజుకు మనసులో భయం గూడు కట్టుకునేది.

రాజు లాగానే శరత్‌బాబు కూడా ఓ కాలేజీలో డిగ్రీ లెక్చరర్. ఇంగ్లీషు ఎమ్.ఏ. పాసై, అందమైన ఓ అమ్మాయిని చూసి పెళ్ళి చేసుకుని విజయవాడలో స్థిరపడ్డాడు. రొమాంటిక్ కవిత్వం చదువుకుని పువ్వుల్నీ వెన్నెల్నీ అందాన్నీ ప్రేమించి పెళ్ళైన కొత్తలో భార్యను తీసుకుని కోణార్క, ఖజురహో చూశాడు.

బృందావనం గార్డెన్స్‌లో తిరిగాడు.

హార్స్లీ కొండల మీద కొన్ని రాత్రులు గడిపాడు.


అరకులోయకు వెళ్ళాడు.

శ్రీలంక నుంచి తిరిగి వచ్చిం తరువాత పుట్టిన పిల్లకు "లంకేశ్వరి" అని పేరు పెట్టుకుని మురిపెంగా చూసుకున్నాడు.

లంకేశ్వరిని కన్నతల్లి పిల్ల ముద్దు మురిపాలు చూడకుండానే కన్ను మూయడంతో తానే అన్నీ అయి పెంచా లనుకున్నాడు. విధి అందుకూ అనుకూలించలేదు. పుట్టిన ఏడాది కల్లా బ్లడ్ కాన్సర్‌తో కన్ను మూసింది. ఏం చేయడమా అన్న సమస్య ఎదురైంది శరత్‌బాబుకు.

"పెళ్ళి చేసుకో !" అన్నారు అయినవాళ్ళు.

పెళ్ళిమీదకు మనసు పోలేదు అతనికి. ఆ సుఖమేదో ఒకసారి అనుభవించేశాడు. ఈ జీవితానికింక అది చాలు. ఎన్ని రోజులు బ్రతికినా ఈ జీవితంలో తాపత్రయాలు తప్పవు. ఇవి గానుగెద్దుల బతుకులు. కుక్కతోక జీవితాలు.



అతను లోపలికి వెళ్ళిపోయిం తరువాత గార్డెనర్ అన్నాడు- "ఉత్త పిచ్చి మారాజండీ !"

శరత్‌బాబును గురించి ఆ గార్డెనర్ చెప్పిన మాటలు రాజును మరీ అయోమయంలో పడవేసినయ్. "అట్లాంటి మనుషులు కూడా ఉంటారా !" అనుకున్నాడు.

"ఆయనకు భోజనం కోసమే నే నో కామాటం తగిలించుకోవలసివచ్చింది. నా అన్నవాళ్ళు లేని వో బుడిగిని తెచ్చి కొంపలో అట్టేపెట్టుకోవలసి వచ్చింది." గార్డెనర్ అన్నాడు.

ఆ రాత్రి శరత్‌బాబు, రాజూ మళ్ళీ డైనింగ్ హాల్లో కలుసుకున్నారు. "హలో" అంటే "హలో"తో ఆగిపోయినారు.

శరత్‌బాబులో స్నేహం చేసే చొరవ అంతగా కనిపించలేదు రాజుకు. ఆ రాత్రి ఎంతకూ నిద్రపట్టక, మొదలుపెట్టిన కవితా ఖండిక పూర్తి కాక విసుగుదలగా ఉండి, సిగరెట్టు వెలిగించి, వరండాలోకి వచ్చాడు రాజు. దూరంగా బీచిల వంటరిగా పచార్లు చేస్తూ శరత్‌బాబు రాజు వేపు చూస్తూ-

"నే నేదన్నా పాట పాడుకుంటే, మీ కేవన్నా అభ్యంతరమా?"

"అభ్యంతరం లేకపోవడం మాత్రమే కాదు, ఆనందం కూడానూ ! సంతోషంగా వింటాను."

శరత్‌బాబు పాడాడు. ప్రాణశక్తి గొంతులో నుండి పాయలు పాయలుగా మాటల్లోకి ప్రవహించింది. అతని పాట విని వెన్నెల నీరైంది. చంద్రుడు మరింత విశాలమైనాడు. సముద్రపు టలలు వచ్చి అతని పాదాలను సుతారంగా ముద్దు పెట్టుకున్నాయి.

ఆ పాట విన్న రాజుకు అతను ఎంతో దగ్గర వాడనిపించింది. ఏదో సోదర భావన ఆ పాటలో వినిపించింది. ఆ గొంతులో ఏదో వేదన. పరిపూర్ణమైన ఆనందంలో వచ్చే వేదన.

ఆ తరువాత వాళ్ళిద్దరూ ఎంతో సన్నిహితులైనారు. అనేక రాత్రులు బీచ్‌లో ఆ ఇసక తిన్నెల మీద పడుకుని కబుర్లు చెప్పుకున్నారు. అతను ఎన్నెన్నో రకాల పాటలు యాంత్రికమైన ఉదయ సాయంతనా లివి. వీటి నుంచి బయట పడాలి. ఎట్లా? ఎట్లా?

ఎంత పని చేసినా ఇంకా ఏదో మిగిలే ఉంటుంది. అసలు పనే లేకుండా ఉంటే? 'పని' అన్నది ఒక పెద్ద యంత్రం. ఈ యంత్రంలో పడి మానవ జీవితం తునాతునకలైపోతున్నది. ఈనాటి నగటు మనిషి పందెపు గుర్రంలా పరుగెత్తి, ఎక్కడో ఒక చోట అకస్మాత్తుగా గుండె ఆగి మరణిస్తున్నాడు. అసలు ఈ పరుగు లాటరీ లేకపోతే? కళ్ళు మూసుకుంటే జీవితం గడిచిపోదా? దానికోసం ఎందు కీ తాపత్రయం !

ఉద్యోగం వో తాపత్రయం.

పెళ్ళి మరో తాపత్రయం.

బిడ్డలు మరో తాపత్రయం.

ఈ తాపత్రయమే నరకం.

తాపత్రయం లేకపోవడమే స్వర్గం. ఆ స్వర్గం ఎట్లా లభిస్తుంది? ఎట్లా? ఎట్లా? శరత్‌బాబు తీవ్రంగా ఆలోచించి ముందు ఉద్యోగం మానేశాడు. ప్రావిడెంట్ ఫండూ, గ్రాట్యుయిటీ

కలిపి ఓ ఏభై వేలు వచ్చింది. ఆ ఏభై వేలూ బాంక్‌లో వేస్తే, దాని కింద నెలకు వచ్చే వడ్డీ తన ఖర్చులకు సరిపో దనిపించి సొంత ఊర్లో ఉన్న పాత ఇల్లు అమ్మేశాడు. మరో పది వే లొచ్చాయి. ఓ రెండెకరాల పల్లం ఉంటే అదీ అమ్మేశాడు. మరో నలభై వే లొచ్చాయి. వచ్చిన లక్ష రూపాయలూ బాంకులో వేసుకుని, ఇరవై అయిదేళ్ళ పాటు నెలకు ఖచ్చితంగా ఇంత అని వచ్చే ఏర్పాట్లు చేసుకున్నాడు.

"ఇప్పుడు నాకు ముప్పయ్ అయిదేళ్ళు. మరో ఇరవై అయిదేళ్ళ పాటు నాకు నిమ్మ్పాచీగా జీవితం గడిచిపోతుంది. కష్టపడక్కర్లేదు. రేవటిని



గురించిన చింతన లేదు. అరవై ఏళ్ళు వచ్చేదాకా ఈ భీమిలీపట్నంలో అందమైన చంద్రుణ్ణీ, వెచ్చని సూర్యుణ్ణీ చూస్తూ నిశ్చింతగా, నిరామయంగా కాలం గడిపేయొచ్చు. అరవై ఏళ్ళు దాటింతర్వాతంటారా... అస లీ రోజుల్లో అంతవరకూ బ్రతికే వాళ్ళెవళ్ళండీ? ఒకవేళ బ్రతకవలసిన అవసరమే వస్తే... నే... నేను బ్రతకను...'' అన్నాడు రాజుతో, మర్నాడు రాజు రాజమండ్రికి తిరిగి వెళ్ళిపోతా డనగా, బీచ్‌లో శరత్‌బాబు.

''అట్లా అనకండి. మనం అందరం బతికినంతకాలం బతకాలనే కోరుకుంటాం కదా?''

''బతికిన కొద్ది కాలం వెన్నెలను తిని, సముద్రంలో ఈదులాడి, నింగిలో విహరిస్తే చాలదా? స్వర్గాన్ని గుండెలో నింపుకుని బతికితే చాలదా? భయంతో, బాధలతో, అవమానాలతో, అనుమానాలతో ఎందుకండీ ఈ బ్రతుకులు?''

''నిజమే !'' అనిపించింది రాజుక్కూడా. అతనికీ అటువంటి బ్రతుకులంటే ఇష్టమే ! కానీ నింగిలో విహరించాలని, నేలమీద ఈ బ్రతుకు, అదెంతటి నరకమైనా, ఈ నేలబారు బ్రతుకు నుండి అతను పారిపోలేడు.

అప్పుడప్పుడూ భీమిలీ వెళ్ళి, ఎవరికీ తెలీకుండా రెండు, మూడు పెగ్గులు కాక్‌టెయిలు పుచ్చుకుని, వంటరితనంలో తన వ్యక్తిత్వాన్ని గుర్తు చేసుకుంటూ, కవితా కన్య ఉపగూహనంలో తనను తాను మర్చిపోవడమే స్వర్గం అని, నింగిలోని బ్రతుకు అని రాజు అభిప్రాయం. ఆ మాటే శరత్‌బాబుతో రాజు అన్నాడు. శరత్‌బాబు వకవకా నవ్వాడు.

''చూశారా - మీకూ ఉంది, యంత్రం లాంటి ఈ బ్రతుక్కి గుడ్ బై చెప్పి పని అలసట లేని నింగిలోని నా స్వర్గ ఖండంలోకి రావాలని ! - రాకూడదూ?''

''ఊహూ ! రాను... రాలేను !'' అనుకుంటూ మర్నాడే బయల్దేరి రాజు రాజమండ్రి వచ్చేశాడు. గవర్నమెంటు ఆర్డరు పుచ్చుకుని ట్రాన్స్‌ఫరై అనంతపురం వెళ్ళిపోయాడు.

ఎక్కడి భీమిలీ... ఎక్కడి అనంతపురం !

రోజులు సంవత్సరాలై, పెద్దవాళ్ళై, మనసు మరబొమ్మై, ఇల్లే గుడైపోయింది. విశాలాక్షి భర్త ఒకటి, రెండుసార్లు అక్కడికీ ఉత్తరం రాశాడు, భీమిలీకి రమ్మనమని.

రాజు పెద్దబ్బాయికి ఖర్గపూర్‌లో ఓ ఇంటర్వ్యూకి లెటర్ రావడంతో, ఆ ప్రాంతాలకు వెళ్ళడానికి ఇన్నాళ్ళకు రాజు కో మంచి అవకాశం దొరికింది.

పైగా క్రిస్మస్ సెలవులు కూడాను !

వాతావరణం చల్లగా ఉంది. అతని మనస్సంతా పట్టరాని ఉత్సాహంతో తబ్బిబ్బవుతోంది.

రాజు భార్య భర్త ఉత్సాహాన్ని పసిగట్టినట్లు, కొంచెం హెచ్చరికగా అన్నది. ''ఆ సముద్రపు టూళ్ళో ఒకటి, రెండు రోజుల కన్నా ఉండకండి. రాత్రిపూట బీచ్‌లోనూ అక్కడా తిరక్కండి. అసలే మీ ఆరోగ్యం కూడా అంత మంచిది కాదు !''

నిజమే అనిపించింది రాజుకు. పరుగుపందెంలో చివరకు చేరే వయసే కానీ ప్రారంభం నాటి వయసు కాదు గదా !

అతని చెంపలపైన తెల్ల వెంట్రుకలు. బట్టతల స్పష్టంగా కనిపిస్తోంది. బొజ్జ కొంచెంగా పెరిగింది.

లాయర్: ఏంటి. మూర్తిగారూ ఇలా రాశారు? విడాకులు తీసుకున్న తర్వాత మీ ఆవిడ మరో పెళ్ళి చేసుకోనంతవరకు సంవత్సరానికి ఐదు వేలు ఇస్తారా! ఒకవేళ పెళ్ళి చేసుకున్న పక్షంలో ఆ చేసుకున్నవాడికి పదివేలు ఇస్తారా?''

మూర్తి: అవును. దాన్ని భరించే ఆ దురదృష్టవంతుడికి ఆ మాత్రం ఉపకారం చేయకపోతే ఎలా?''

** ** **

★ అర్ధచంద్రాకారంలో మనం చూసే ఇంద్రధనుస్సును విమానంలోంచి పూర్తి వృత్తాకారంలో చూడవచ్చు.

\- జీవి

స్థూల శరీరం వ్యాయామం మరిచిపోయింది. కళ్ళ కింద నల్లని వలయాలు ఏర్పడ్డాయి. ఈమధ్య రాజు బీరు తీసుకుందా మన్నా భయపడుతున్నాడు.

బ్రతుకు భయం !

ఈ భయం ఎందుకు కలిగిందీ? తాపత్రయం మూలంగానే కదా? తాపత్రయ విరహితమైన జీవితం రెండు రోజులు భీమిలీలో గడపగలిగినా, అది కాయకల్ప చికిత్సలా పని చేస్తుందా? రాజుకు తెలుసు. అందుకనే, భార్యకు నమ్మకం కలిగే కంఠంతో ''అట్లాగేలే !'' అన్నాడు.

రాజు భీమిలీ చేరుకునేసరికి సాయంకాలం ఆరు దాటింది. సముద్రం గంభీరంగా భయవిహ్వలంగా ఉంది. కొండల మీద నుండి ఒకటే ఈదురుగాలి. కాటేజీలో బోగన్ విల్లా లేదు.

ఒక వంక గులాబీలు... మరొక వంక మాలతీ మాధవం. గార్డెనర్ తన పాత్ర ముగించుకుని రంగస్థలం నుంచి నిష్క్రమించాడు.

గేటు దగ్గర విశాలాక్షి నిలబడి ఎవరిమీదనో పెద్దగా అరుస్తోంది. రాజు రావడం చూసి సంభ్రమంతో ఆ మనిషిని గబగబా అక్కడి నుంచి పంపించేసి ''రా ! రా !'' అంటూ ఆహ్వానించింది నవ్వుతూ.

అదే ఆప్యాయత. కళ్ళలో అదే జీవన కాంక్ష. కానీ ఆమెలో ఏదో మార్పు ఉన్నట్లనిపించింది రాజుకు.

''బావున్నారా?''

''మీ రెట్లా ఉన్నారూ?''

కుశల ప్రశ్నలు. రాజు చేతిని తన చేతిలోకి తీసుకుని ప్రేమగా నొక్కింది. కానీ ఆ స్పర్శలో ఇదివరకటి వెచ్చదనం లేదు. విశాలాక్షి లావైంది. మెదమెదలాడుతున్న చెంపలు. మెళ్ళో బరువుగా వొరుసుకుంటున్న బంగారం నగలు.

''మీ ఆయ నేడీ?''

''లోపలున్నాడు... పడుకున్నాడు...''

''అదేం? అసురసంధ్యలో పడ కేవిటీ?''

''హార్ట్ ఎన్లార్జిమెంట్ ! కంపల్సరీ రిటైర్‌మెంటు మూలంగా వచ్చిన డబ్బు సరిపోదేమో నన్న భయం ! అన్నట్టు శరత్‌బాబు నీకూ తెలుసుగా - ఎంత అడిగినా అద్దె పెంచటంలేదు. కాస్త పెంచమని రికమెండ్ చేద్దూ?''

''అట్లాగే !''

రాజు వెళ్ళి విశాలాక్షి భర్తతో మాట్లాడాడు. ఆయనలో ఇదివరకటి ఉత్సాహం లేదు.

''ఇంతకన్నా చావే నయమయ్యా రాజూ !'' అన్నాడు ఉన్నట్టుండి.

''ఛా ! ఛా ! అవేం మాటలు? చేసినంత కాలం ఉద్యోగం చేశారు. హాయిగా రెస్టు తీసుకోండి !''

తన మాటలు తనకే వింతగా ధ్వనించాయి రాజుకు. ఒక రోజున రెస్టు తీసుకుంటానన్న శరత్‌బాబునూ హర్షించలేకపోయాడు. ఇవ్వాళ రెస్టు వద్దనుకుంటున్న విశాలాక్షి భర్తనూ హర్షించలేకపోతున్నాడు.

రాజుకు రెస్టూ లేదు, జీవన లాలసా లేదు. అందుచేత అతనికి వాళ్ళిద్దరూ అర్థం కాలేదు.

ఆ రాత్రి శరత్‌బాబు రాజును డిన్నర్‌కు పిలిచాడు. ఇంట్లో ఫ్రిజ్... రేడియో గ్రామ్... డైనింగ్ టేబిల్ మీద రకరకాల వంటకాలు.

''మీట్ మై గర్ల్ ఫ్రెండ్ మిస్ మాధురి !'' అంటూ రాజుకు మాధురిని పరిచయం చేశాడు.

రాజుకు మతిబోయినంత పనైంది. ఆశ్చర్యంతో శరత్‌బాబు వేపు చూశాడు. అతని మొహం ప్రశాంతంగా ఉంది. సిల్కు లాల్చీ, గ్లాస్కో ధోవతీ, జుట్టుకు రంగు వేసుకున్నాడు. చెంపలపైన ఒక కొత్త నునుపు. రాజు ముసలితనాన్ని ఆహ్వానిస్తుంటే, అతను యౌవనం వైపు ప్రయాణం చేస్తున్నట్లున్నాడు.

రాజు ఎదుటే అతనూ, మాధురీ జోక్స్ వేసుకున్నారు. మాధురి అందంగా ఓ పాట పాడింది. ప్రేమగా అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి దువ్వింది. ''మై డియర్ !'' అంటూ అతని చెంపలను సుతారంగా మీటింది.

మర్నాటి రాత్రి దేవాలయం ముఖమంటపంలో, హఠాత్తుగా అన్నాడు శరత్‌బాబు తన స్నేహితునితో- ''వంటరితనం చాలా కష్టమండీ ! అందుకనే ఈ జోడీని తెచ్చుకున్నాను, తాత్కాలికంగా ! టెంపరరీ ఎలయన్స్ ! ఇంకో రెండేళ్ళు... ఆ తరువాత ఈ నాటకం సమాప్తం !''

ముగింపు కోసం ఆనందంగా నిరీక్షించే ఆ మనిషిని ఏమనాలో రాజుకు తోచలేదు.

అనుకోకుండా మరో నాలుగేళ్ళ తరువాత - విశాలాక్షి భర్త పోయినప్పుడు అక్కడ మళ్ళీ రాజుకు కనిపించాడు శరత్‌బాబు. జీవితాన్ని అపార్థం చేసుకుని, చివరి రంగంలో విషాద నాయకుని పాత్ర వేస్తున్నట్లున్నాడు !

అతను తా నాశించినట్టుగా తన అరవయ్యో ఏట హరీ మనలేదు. పైగా ఏభై అయిదేళ్ళకే మాధురి వంటి వాళ్ళ మూలంగా ఉన్న డబ్బు హారతికర్పూరం అయిపోయింది. ఒకటి, రెండేళ్ళపాటు పంటి బిగువుతో బతుకు సాగించాడు. తనను నమ్మినవాళ్ళ దగ్గర అప్పులు చేశాడు. ఆ అప్పులు తీరే ఉపాయం దొరక్క, ఆత్మహత్యకు ప్రయత్నించాడు. తీరా ధైర్యం చాలక ఆ ప్రయత్నంలో అపస్మారకం పాలై, తెలివి వచ్చిం తరువాత పిచ్చివా డయ్యాడు !

ఆ పిచ్చివాణ్ణి పోషించే వాళ్ళెవరు? తను పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా, జాలిగుండెతో, ఎన్నో సంవత్సరాలు తన ఇంట్లోనే అద్దె కున్నాడన్న అభిమానంతో, ''పోనిద్దురూ ! ఆ పిచ్చివాణ్ణి దొడ్లో ఓ మూలగా పడుండనీయండి ! చిన్న పనీ, చితకపనీ చేస్తుంటాడు. ముసలి పొట్టకు ఓ ముద్ద పడేస్తే ఏం తరిగిపోతుంది?'' అన్నది గొద్గదికంగా.

ఆ మాట విని అనుకున్నాడు రాజు.

''వద్దు విశాలాక్షీ వద్దు. శరత్‌బాబు స్వర్గమూ వద్దు. ఇప్పటి ఈ నరకమూ వద్దు. నేను మాత్రం ఇట్లాగే ఉంటాను. ఈ నేలమీదే ఉంటాను.'' ★